# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శనివారం 21 అక్టోబర్ 2023 పేజీలు : 6








## మరో ప్రయోగానికి... షార్ సిద్ధం!

రేపు నింగిలోకి వెళ్లనున్న.. టివీ-డీ1

- మిషన్ గగన్ యాన్ ప్రాజెక్ట్ లో కీలక పరీక్ష..
- మానవ రహిత టెస్ట్ వెహికల్ ప్రయోగానికి ఇస్రో శ్రీకారం
- డీ1 రాకెట్ బరువు 44 టన్నులు
- పొడవు 34.954 మీటర్లు
- టెస్ట్ వెహికల్ బరువు 7 టన్నులు
- క్రూ ఎస్కేప్ సిస్టమ్ బరువు 12.5 టన్నులు
- క్రూ మాడ్యూల్ బరువు 4.5 టన్నులు
- భవిష్యత్తులో మానవ సహిత ప్రయోగాలు

భవిష్యత్తు కోసమే ప్రయోగాలు

ఇస్రో మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి శనివారం ఉదయం 7 గంటలకు గగన్యాన్ టెస్ట్ వెహికల్‌ను ఇస్రో ప్రయోగించనుంది. భవిష్యత్తులో చేపట్టబోయే మానవసహిత రాకెట్ ప్రయోగాల కోసం ఈ టెస్ట్ వెహికల్ ప్రయోగం నిర్వహిస్తున్నారు. మరో రెండు, మూడు టెస్ట్ వెహికల్ ప్రయోగాలు చేపట్టిన అనంతరం మానవ సహిత రాకెట్ ప్రయోగానికి శ్రీకారం చుట్టనున్నారు. షార్ కేంద్రంలోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి డి1 రాకెట్ ద్వారా క్రూమాడ్యుల్‌ని నింగిలోకి పంపనున్నారు. క్రూమాడ్యూల్ బరువు 4520 కిలోలు. భూమి నుంచి 17 కి.మీ ఎత్తులో రాకెట్ నుంచి క్రూమాడ్యూల్ విడిపోనుంది. అయిదారు గంటలకి తిరిగి భూమిని చేరేలా డిజైన్ చేశారు. షార్ కేంద్రానికి 10కి.మీ దూరంలో బంగాళాఖాతం సముద్రంలోకి పడేలా రూపకల్పన చేశారు. ఇండియన్ నావీ సహకారంతో క్రూమాడ్యుల్‌ని ఇస్రో సేకరించనుంది.

రాము ప్రత్యేకప్రతినిధి-శ్రీహరికోట (ప్రశ్న న్యూస్)

## వచ్చేది టీడీపీ... ప్రభుత్వమే

### జగన్ మోహన్ రెడ్డి ది అరాచక పాలనను ప్రజలంతా ఛీ కొడుతున్నారు..

- ఎన్నికల్లో ప్రజలే జగన్‌కు బుద్ధి చెబుతారు
- ప్రజల అంతరంగానికి అక్షర రూపం ఏపీ హేట్స్ జగన్
- చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారు
- కారాగారంలో బాబుకు కనీస సౌకర్యాలు కరువు
- రాష్ట్రం, యువత భవిష్యత్తు కోసం చంద్రబాబు నిరంతరం శ్రమించారు
- చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఇంటింటా కరపత్రాలు పంపిణీ
- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

అప్రజాస్వామిక పాలనపై ప్రజలకు వివరణ

2

గూడూరు, ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)







## నానా దిక్కుల నరులెల్లా!

- కలియుగ వైకుంఠం.. భక్తజన సంద్రం..!
- భక్తగిరులుగా తిరుమల కొండలు
- హనుమంత వాహనంపై .... కోదండరాముడు
- ప్రతిధ్వనించిన గోవిందా..గోవిందా నామస్మరణలు
- కళాబృందాల అద్భుత ప్రదర్శన
- పరవశించిన భక్తజనం

2





ప్రజాప్రశ్న
శనివారం 21 అక్టోబర్ 2023

# నానా దిక్కుల నరులెల్లా..!

కలియుగ వైకుంఠం భక్తజన సంద్రమైంది. లక్షలాది మంది భక్తులతో అనంత భక్త సాగరాన్ని తలపించింది. గోవిందా.. గోవిందా అనే నినాదాలతో ప్రతిధ్వనించింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదు రోజున తిరు వేంకటనాథుడు తన అనుంగు వాహనమైన గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆరో రోజున హనుమంత వాహనంపై దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో ఈ సేవరను వీక్షించేందుకు వేలాది మంది భక్తులు ఉదయం నుంచి తిరుమలకు చేరుకున్నారు. అన్నమయ్య పేర్కొన్నట్టు " నానా దిక్కుల నరులెల్లా.." రీతిలో లక్షలాది మంది భక్తజనం రావడంతో తిరుమల కొండలు భక్తగిరులుగా మారిపోయాయి. గరుడ సేవలో ధ్రువమూర్తి వేంకటేశ్వరస్వామికి, ఉత్సవమూర్తి మలయప్పస్వామికి భేదం లేదు. అందుకనే ఉత్సవమూర్తిని వీక్షించడం మోక్షదాయకం. మూల విరాట్టుకు నిత్యం అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, సహస్రనామ మాల వంటి విశిష్ట అభరణాలను మలయప్పకు అలంకరిస్తారు.



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గరుడోత్సవాన్ని వీక్షిస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుంది. శ్రీవిల్లిపుత్తూరు ఆలయం నుంచి పూలమాలలు, చెన్నై నుంచి గొడుగులను తిరుమలకు తరలించి గరుడోత్సవానికి ఉత్సవమూర్తికి అలంకరించడం విశేషం. గరుత్మంతుడు విష్ణువుకు వాహనం. అలాగే ధ్వజం కూడా. బ్రహ్మోత్సవాల సమయంలో ధ్వజస్తంభంపై నుంచి యావత్ దేవతలకు ఆహ్వానం పలుకుతాడు. విష్ణు పురాణాన్ని శ్రీ వైకుంఠనాథుడు తొలిసారిగా గరుడినికే ఉపదేశించాడు. ఇన్ని విధాలుగా గరుడసేవ విశిష్ట సేవగా గుర్తింపబడింది.

## హనుమంత వాహనంపై కోదండరాముడు

కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు హనుమంత వాహనంపై కోదండరాముని అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. హనుమంత వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

## విశేషంగా భక్తులు రాక

తిరుమలకు విశేషంగా విచ్చేసిన భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. హనుమంత వాహనం అంటే భగవత్ భక్తి ప్రాప్తి. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులై శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్త్వం ఒనగూరుతుంది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, పలువురు టీటీడీ బోర్డు సభ్యులు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



## కళా బృందాల అద్భుత ప్రదర్శన.. పరవశించిన భక్తులు

తిరుమలలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం ఉదయం హనుమంత వాహనసేవలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళా బృందాలు అద్భుతంగా ప్రదర్శనలిచ్చారు. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12 కళాబృందాల్లో 305 మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవసింప చేశారు. మహారాష్ట్రలోని థానే ప్రాంతానికి చెందిన సెల్వరాజ్ బృందం ప్రదర్శించిన గోందల్ అనే నాట్య విన్యాసం భక్తులను సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తింది. 20 సంవత్సరాల లోపు యువతీ యువకులు మెరుపు వేగంతో అనేక గతులలో నృత్యాన్ని ప్రదర్శించి ఔరా అనిపించారు. శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన శ్రీరామ పట్టాభిషేకం కనువిందు చేసింది. తణుకుకు చెందిన ఎన్.రాధిక ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన, తూర్పుగోదావరి జిల్లా నీడుదవోలుకు చెందిన ఎన్ .సరస్వతి బృందం డ్రమ్ముల నృత్యం, కర్ణాటకకు చెందిన జ్యోతి ఎన్ .హెగ్డే దాస సంకీర్తన నృత్యం అలరించాయి. అదేవిధంగా, విశాఖపట్నంకు చెందిన డీవీఎల్. శిరీష బృందం కోలాటం, రాజమండ్రికి చెందిన డి.గాయత్రి బృందం ప్రదర్శించిన గోపికా కృష్ణుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విశాఖపట్నంకు చెందిన బి సాయి రోజా



కుమారి ప్రదర్శించిన కోలాటం, పాండిచ్చేరికి చెందిన ఎస్.మాలతి సెల్వం ఆధ్వర్యంలో ప్రదర్శించిన పొయికల్ కుదిరై, హర్యానా ప్రాంతానికి చెందిన పి.రాజి బృందం పన్వారీ నృత్యం, విజయవాడకు చెందిన వై.వనజ బృందం కోలాటం, తిరుమల బాలాజీ నగరుకు చెందిన కె.శ్రీనివాసులు బృందం కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి పంచాయతీ, గ్రామ సమస్యలు తీరుతాయి

## -మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని



**రాము ప్రత్యేకప్రతినిధి- చంద్రగిరి ( ప్రశ్న న్యూస్) :** 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు వినీల్ స్పష్టం చేశారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో భాగంగా "బాబుతో నేను" కరపత్రాలను పంచుతూ దామల చెరువు పంచాయతీలో పులివర్తి వినీల్ పర్యటిస్తూ..ఇం టింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి వినీల్ కి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పంచాయితీ, గ్రామాలలో సమస్యలు తీరుతాయని పులివర్తి వినీల్ అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రతి వీధి, ప్రతి గ్రామంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నాని తెలిపారు.

ప్రజాప్రశ్న
శనివారం 21 అక్టోబర్ 2023

# చంద్రబాబు అమాయకుడు చంద్రబాబు ఏ తప్పు చేయలేదు..



▶▶ ప్రజలు నమ్ముతారు నేను నమ్ముతున్నాను : మాజీ ఎంపీ చింతామోహన్

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రబాబు నాయుడు అమాయకుడని చంద్రబాబు ఏ తప్పు చేయలేదని ప్రజలు నమ్ముతారని నేను నమ్ముతున్నానని మాజీ ఎంపీ చింతామోహన్ అన్నారు. అమాయకుడైన చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడారు. అభం శుభం తెలియని చంద్రబాబును 40 రోజులుగా జైల్లో పెట్టడం దారుణమన్నారు. 17ఏపై తీసుకోవడానికి ఇన్ని రోజులు అవసరమా అని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూచం ద్రబాబుఅరెస్టులోరాజకీయకక్షఉందని.చంద్రబాబునాయుడు నాయకుడని. చంద్రబాబు ఏ తప్పు చేయలేదని నేను నమ్ముతున్నా.ప్రజలు కూడా నమ్ముతున్నారని తెలిపారు.ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్టు దుర్మార్గమైన చర్యగా అభివర్ణించిన ఆయన.న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం తగ్గుతోందన్నారు. చంద్రబాబు కేసులో రుజువులు ఎక్కడ ఉన్నాయి.చూపించండిఅని నిలదీశారు. చంద్రబాబు అరెస్టులో బీజేపీ ఢిల్లీ పెద్దల పాత్ర ఉందని ఆరోపణలు గుప్పించారు. చంద్రబాబు అరెస్టుపై ప్రజాస్వామ్యవాదులు నోరు విప్పాలని పిలుపునిచ్చారు.న్యాయస్థానాలపై నమ్మకం కోల్పోతున్న పరిస్థితుల్లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని డిమాండ్ చేశారు.న్యాయస్థానాల్లో రాజకీయ ప్రమేయంపై సుప్రీంకోర్టు సీజే సమాధానం చెప్పాలన్నారు. ఇక, పాత పెన్షన్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ లో అమలు చేయాలని కోరారు.ఇండియన్ పొలిటికల్ సర్వీసా.. ఇండియన్ పోలీస్ సర్వీసాఅంటూ పోలీస్ వ్యవస్థపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరో వైపు.త్వరలో జరుగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం అని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

## పాత పెన్షన్ ఇవ్వాల్సిందే : యూటీఎఫ్

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పాత పెన్షన్ విధానాన్ని పునర్ధించాలని సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో నాయుడుపేట ప్రాంతీయ శాఖ, సిఐటియూ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9గం నుండి సాయంత్రం నాలుగున్నర వరకు నిరాహార దీక్షలు చేయడం జరిగినది. దేశంలోనే అనేక రాష్ట్రాలలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునాదించారని అదే తరహాలో మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలనన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారని నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని వాపోయారు %శీజూం%అమలు చేస్తామని చెప్పి జిపిఎస్ ఇస్తామని ప్రకటించడం అన్యాయమని డి ఎస్ సి 2003 వారికి పాత పెన్షన్ కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం తగదునీ .యూ టీ ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం రామ్మూర్తి రాజు అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునర్ధించాల్సిందే అని జిల్లా కార్యదర్శి హరిబాబు ఈ దిశగా కార్యక్రమం ఉద్దేశించి మాజీ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పాత పెన్షన్ విధానము ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకి ఇవ్వాల్సిందేనని ఇది న్యాయమైన డిమాండ్ అని ,వారు చెప్పడం జరిగింది ఈ నిరాహారదీక్షకి సిఐటియు నాయకులు ముకుంద మరియు వెంకటేశ్వర్లు సంఘీభావాన్ని తెలియజేశారు ఈ దీక్షా కార్యక్రమంలో కే సుబ్బారావు, గోవర్ధన్ రెడ్డి , శ్రీనివాసులు మరియు మహిళా కన్వీనర్ స్నేహలత ,కల్పన,జ్యోతి , సురేంద్ర ,వెంకటేశ్వర్లు, శంకరయ్య , రమేష్ ,సురేష్, హరికిషోరే,సునీల్, గురునాధం, కెవికెరా జు, ప్రసాద్, రవిసోదన్, పాల్గొన్నారు.



# సమన్వయకర్త తీరు పై సీనియర్ నాయకుడు కలిమిలి ఆగ్రహం

▶▶ సమస్యలను సమన్వయం చేసుకోలేని సమన్వయకర్త

▶▶ వైసిపి పార్టీ నాకు తల్లి లాంటిది

▶▶ పార్టీని కించపరిచేలా ప్రవర్తిస్తే సహించేది లేదు



**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సమస్యలను సమన్వయం చేసుకోలేని సమన్వయకర్త ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు వైసీపీ కార్యకర్తలకు, ఎంపీపీలకు, సర్పంచ్ లకు అండగా ఉంటానని వైసిపి సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. దీనిలో భాగంగా వెంకటగిరి పట్టణంలోని కలిమిలి రాంప్రసాద్ రెడ్డి నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ఉన్నానని పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు అండగా ఉంటానంటూ భరోసా కల్పించారు. వైఎస్ఆర్సిపి పార్టీ వ్యవస్థాపకుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పక్కనపెట్టి నేనే గొప్ప అంటూ ప్రవర్తిస్తున్న తీరు సరైనది కాదన్నారు. వెంకటగిరి నియోజకవర్గ స్థాయిలోని మండలాల్లో పార్టీని అభివృద్ధి చేసేందుకు కష్టపడిన వారి గురించి తెలుసుకోకుండా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. అటు మండలాల్లోనూ, ఇటు పట్టణంలోని వార్డులలోనూ, ఉన్న ప్రజా ప్రతినిధుల సమస్యలను సమన్వయకర్త ఇప్పటివరకు అడిగి తెలుసుకున్న పాపానపోలేదని అసహనం వ్యక్తం చేశారు. జగనన్న కోసం ఉండి వైసిపి పార్టీ కోసం పనిచేసే వ్యక్తిని ఆదరిస్తానని అన్నారు. అధికార పార్టీలో ఉన్న వార్డు కౌన్సిలర్లకు, గ్రామ సర్పంచ్ లకు, అధికారులు విలువ లేకుండా చేస్తున్నారని వివరించారు. నేనే రాజు - నేనే మంత్రి అని చేస్తున్నటువంటి విధానాల వలన రెవెన్యూ విభాగంలోనూ, మున్సిపాలిటీ విభాగంలోనూ అధికార పార్టీ నేతల పనులు కూడా జరగలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా ఎవరు చేసిన సహించేది లేదని దానికి సరైన గుణపాఠం ఉంటుందని హెచ్చరించారు. గ్రామాల్లోనూ, వార్డుల్లోనూ ప్రజల సమస్యలను తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ఏ గ్రామానికి ఏ సర్పంచ్ అనేది ఇంతవరకు అవగాహన లేకుండా సమన్వయకర్త ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని అందుబాటులో ఉంటూ సేవ చేయాలనే ఉద్దేశంతో, వైసిపి పార్టీని అభివృద్ధి చేసేందుకు నిన్ను నియమించారని అది గమనించి మసులుకుంటే బావుంటుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తే మంచి రోజులు వస్తాయన్న వ్యక్తికి మంచి రోజులనేటివి తెలియకుండా చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ లేకుండా చేస్తున్నారని వాపోయారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీకి నష్టం చేకూరుస్తే సహించేది లేదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మొదటిసారిగా వెంకటగిరి నియోజకవర్గంలోనే వైయస్సార్సిపి పార్టీకి సమన్వయకర్తను నియమించడం జరిగిందన్నారు. వెంకటగిరి ప్రజలు ప్రతిదీ గమనిస్తూ ఉంటారని, వెంకటగిరి ప్రజలలో తిరగబడే తత్వం లేదని గుర్తుంచుకొని ప్రవర్తిస్తే బాగుంటుందన్నారు. పార్టీ తరఫున పార్టీ కోసం పనిచేసే వారిని ప్రజలు గెలిపించుకోవడం జరిగిందని, అటువంటి వారిని పక్కన పెట్టి ఇంచార్జ్ పేరుతో కార్యక్రమాలను జరిపించుకోవాలనుకోడం సరైన పద్ధతి కాదు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెంకటగిరి ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేశారని, ఇప్పటికి వారిని తలచుకుంటున్నారని ఈ క్రమంలోనే మీరు అలానే ఉంటే బాగుంటుందని, ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. పార్టీలకతీతంగా జగన్మోహన్ రెడ్డి సేవ చేయాలన్నారని, ఈ విధంగానే మీరుంటే బాగుంటుందన్నారు. తొమ్మిది నెలల వరకు ఓపిక పట్టామని ఇకపై పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు ఇబ్బందులు కలిగితే సహించేది లేదని అన్నారు.

## పాత పెన్షన్ ఇవ్వాల్సిందే:యూ టీ ఎఫ్

**ప్రజాప్రశ్న, నాయుడుపేట :** పాత పెన్షన్ విధానాన్ని పునర్ధించాలని సిపిఎస్ రద్దు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో నాయుడుపేట ప్రాంతీయ శాఖ, సిఐటియూ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9గం నుండి సాయంత్రం నాలుగున్నర వరకు నిరాహార దీక్షలు చేయడం జరిగినది. దేశంలోనే అనేక రాష్ట్రాలలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునాదించారని అదే తరహాలో మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలనన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారని నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని వాపోయారు %శీజూం%అమలు చేస్తామని చెప్పి జిపిఎస్ ఇస్తామని ప్రకటించడం అన్యాయమని డి ఎస్ సి 2003 వారికి పాత పెన్షన్ కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం తగదునీ .యూ టీ ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం రామ్మూర్తి రాజు అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునర్ధించాల్సిందే అని జిల్లా కార్యదర్శి హరిబాబు ఈ దిశగా కార్యక్రమం ఉద్దేశించి మాజీ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పాత పెన్షన్ విధానము ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకి ఇవ్వాల్సిందేనని ఇది న్యాయమైన డిమాండ్ అని ,వారు చెప్పడం జరిగింది ఈ నిరాహారదీక్షకి సిఐటియు నాయకులు ముకుంద మరియు వెంకటేశ్వర్లు సంఘీభావాన్ని తెలియజేశారు ఈ దీక్షా కార్యక్రమంలో కే సుబ్బారావు, గోవర్ధన్ రెడ్డి , శ్రీనివాసులు మరియు మహిళా కన్వీనర్ స్నేహలత ,కల్పన,జ్యోతి , సురేంద్ర ,వెంకటేశ్వర్లు, శంకరయ్య , రమేష్ ,సురేష్, హరికిషోరే,సునీల్, గురునాధం, కెవికెరా జు, ప్రసాద్, రవిసోదన్, పాల్గొన్నారు.

# గూడూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ని ఆపండి

▶▶ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అక్రమంగా జరుగుతున్నటువంటి మైనింగ్ ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు వినతిపత్రం సమర్పించి అక్రమంగా జరుగుతున్నటువంటి మైనింగ్ ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో గూడూరు చిల్లకూరు మండలాలు మరియు కోట వాకాడు మండలంలో జరుగుతున్నటువంటి అక్రమ మైనింగ్ను వెంటనే నిలుపుదల చేయాలని అదే మాదిరిగా అటవీ భూముల్లో చేస్తున్నటువంటి మైనింగ్లో వెంటనే ఆపాలని వన్యప్రాణులకు సంరక్షణ కల్పించాలని అదేవిధంగా ఆ ప్రాంతంలో జరుగుతున్నటువంటి అధిక లోడుతో పోతున్నటువంటి రోడ్డు రవాణా సంస్థ అధికారులు ఒక్క బండి కూడా ఆపి చెక్ చేసినటువంటి సందర్భాలు లేవు కాబట్టి ఆ దిశగా రోడ్డు రవాణా శాఖ అధికారులు సూచించాలని కల్పించాలని ఆ ప్రాంతంలో మైనింగ్ చేస్తున్నటువంటి యాజమాన్యాలకు ఒక దగ్గర పర్మిషన్ తీసుకొని మరో దగ్గర మైనింగ్ చేస్తున్నటువంటి వారిని వెంటనే ఆపాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ఆ ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ డంపింగ్ యార్డ్ నిర్వహిస్తూ ఒక్కో డంపింగ్ యార్డ్ కు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష రూపాయలు లంచం గా తీసుకుంటూ అధికారులు వత్తాసు పలుకుతున్నారు ఆ డంపింగ్ యార్డ్ లన్నీ తీసేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది మైనింగ్ పర్మిషన్ ఇచ్చినప్పుడు ఆ ప్రాంతంలో వాళ్లకు మైనింగ్ చేసేటువంటి ప్రాంతంలో ఉన్నటువంటి స్థలము లేకపో లేకపోయినప్పుడు డంపింగ్ చేయడం నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలి డంపింగ్ యార్డ్లకు నిర్వహణ మైనింగ్ లేనప్పుడు పర్మిషన్ లేనప్పుడు డంపింగ్ యార్డ్లకు నిర్వహణ అవసరం ఏముంది ఎందుకు ఇస్తున్నారు అని చెప్పి కలెక్టర్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆఫీస్ నందు ఏవో కి వినతిపత్రం సమర్పించడం కాంగ్రెస్ పార్టీ తరఫున చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంట శ్రీనివాసరెడ్డి గూడూరు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుంపల నాగరాజు ,వెంకటయ్య అధ్యక్షులు పవన్ కుమార్ ,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 21 అక్టోబర్ 2023

# అవినీతిని అరికట్టేందుకు యువత ముందుండాలి






- విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రతినిధులు
- విద్యార్థులకు అవగాహన సదస్సు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మనుబోలు సవర్డ్ సంస్థ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా ప్రజా సంబంధించి హక్కుల ప్రకటన, ప్రజావేగుల రక్షణ తీర్మానంపై గూడూరు నారాయణ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు ఆ సంస్థ జీఎం సుధాకర్రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు యువత ముందుండాలని చెప్పారు ఫిర్యాదు దారుని రక్షణ కోసం రూపొందించిన డిపి తీర్మానం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం రాములు, లీప్ మేనేజర్ క్రిష్ణ హెచర్ జితేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్రకు ఘన స్వాగతం



**ఉదయగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కు నిరసనగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్రలో భాగంగా ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు దుత్తలూరు మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం ఆధ్వర్యంలో శనివారం దుత్తలూరు మండలంలోకి సైకిల్ యాత్ర ప్రవేశించిన సందర్భంగా జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్ ఘనస్వాగతం పలికారు. అనంతరం సైకిల్ యాత్ర నల్లవాడ చేరుకుని వెంగమాంబ ఆలయంలో చంద్రబాబు నాయుడు విడుదల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత సైకిల్ యాత్ర మధ్యాహ్నం ఒంటిగంటకు వరికుంటపాడు మండలం చేరింది. తర్వాత వరికుంటపాడులో సభ నిర్వహించి, భోజన విరామం తర్వాత వరికుంటపాడు మీదగా పామూరులోకి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, దుత్తలూరు మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న, మాజీ ఎంపీపీ రవీంద్రబాబు, మాజీ జడ్పిటిసి మల్లికార్జున, దుత్తలూరు యూనిట్ ఇంచార్జ్ కాకర్ల మధుసూదన్ రెడ్డి, తెడ్డు పాడు సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం, నర్రవాడ సర్పంచ్ నాగయ్య, ఐటీడీపి మండల అధ్యక్షుడు సింగవరపు సుబ్బారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు మహేష్,యనమలచిన్న,తులసి, నాగేశ్వరరావు, శివ,హజరత్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మరో ప్రయోగానికి షార్ సిద్ధం..!

**రాము ప్రత్యేకప్రతినిధి-శ్రీహరికోట (ప్రశ్న న్యూస్) :** ఈ ప్రయోగం సక్సెస్ అయితే భవిష్యత్తులో మానవ సహిత ప్రయోగాలు చేసేందుకు ఇది సోపానం అవుతుందని ఇస్రో ఛైర్మన్ ఇప్పటికే ప్రకటించారు. గగన్ యాన్ లో కీలకమైనది క్రూ మాడ్యూల్.. వ్యోమగాములు అంతరిక్షంలోకో వెళ్ళేది..తిరిగి భూమిమీదకు వచ్చేది ఈ క్రూ మాడ్యూల్ నుంచే. కేరళ నుంచి క్రూ మాడ్యూల్ ను ఇప్పటికే శ్రీహరికోట తీసుకువచ్చారు.

## ప్రయోగాత్మక ప్రయోగం

ఇస్రో తొలిసారిగా మానవ సహిత ప్రయోగానికి ఇప్పటికే సిద్ధం అయ్యింది..ఇప్పటికే చంద్రయాన్-2 తో ఫుల్ జోష్ లో ఉన్న శాస్త్ర వేత్తలు గగన్ యాన్ పేరుతో అంత రోక్షంలోకి మానవ సహిత ప్రయోగంలో భాగమైన గగన్ యాన్ ప్రయోగానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం ఏడు గంటలకు ప్రయోగాన్ని నిర్వహించేందుకు ఇస్రో శాస్త్ర వేత్తలు సిద్ధమయ్యారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో భవిష్యత్తులో చేపట్టనున్న గగన్ యాన్ ప్రాజెక్టుకి సంబంధించి మానవ సహిత ప్రయోగాలు నిర్వహించేందుకు షార్ ఒక ప్రయోగాత్మక ప్రయోగానికి శ్రీకారం చుడుతుంది. అందులో భాగంగా టెక్నికల్ వెహికల్- డెమోన్ స్ట్రేషన్-1 (టివి-డి1)అనే పేరుతో శనివారం ఉదయం 7 గంటలకు ప్రయోగాత్మక ప్రయోగాన్ని నిర్వహించేందుకు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ లోని మొదటి రాకెట్ ప్రయోగ వేదికను సర్వం సిద్ధం చేశారు. ఈ ప్రయోగం ద్వారా క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టం సిస్టం (వ్యోమగాములగది) భూమికి 17 కిలోమీటర్లు ఎత్తుకు తీసుకెళ్లి ప్యారాచూట్ల సహాయంతో తిరిగి భూమికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం అంతరిక్షంలోకి పంపించి సురక్షితంగా తీసుకువచ్చేందుకు బంగాళాఖాతంలో దించి అక్కడినుంచి ఒక ప్రత్యేక స్టీమర్ ఏర్పాటు చేసి సేవ్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయోగం సక్సెస్ అయితే భవిష్యత్తులో మానవ సహిత ప్రయోగాలు చేసేందుకు ఇది సోపానం అవుతుందని ఇస్రో ఛైర్మన్ ఇప్పటికే ప్రకటించారు. గగన్ యాన్ లో కీలకమైనది క్రూ మాడ్యూల్.. వ్యోమగాములు అంతరిక్షంలోకో వెళ్ళేది, తిరిగి భూమిమీదకు వచ్చేది ఈ క్రూ మాడ్యూల్ నుంచే. కేరళ నుంచి క్రూ మాడ్యూల్ ను ఇప్పటికే శ్రీహరికోట తీసుకువచ్చారు.

# అంగరంగ వైభవంగా మిట్ట గంగమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

- **గరుడ వాహనంపై ఊరేగిన మిట్ట గంగమ్మ అమ్మవారు..**
- **అమ్మవారి గరుడసేవకు పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి నాని..**

**రాము ప్రత్యేకప్రతినిధి- తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి



నాని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మిట్ట గంగమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు గరుడ వాహనంపై ఊరేగిన మిట్టమీద గంగమ్మ తల్లి భారీగా తరలివచ్చిన భక్తులు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్దగల వినాయక స్వామి దేవాలయం వద్ద స్వామి వారికి పూజలు నిర్వహించి పాలకు వస్త్రం ధరించి, పట్టు వస్త్రాలతో కాలినడకన అమ్మవారికి పట్టు వస్త్రాలతో మంగళ వాయిద్యాలతో హెూరెత్తిన డబ్బులు, బాణాసంచా మోతతో పెద్దలు, పార్టీ కార్యకర్తలు, ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు పులివర్తి నాని ప్రత్యేక ఆహ్వానం పలికారు. పులివర్తి నాని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అమ్మవారి తీర్థప్రసాదాలను పులివర్తి నానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, అమ్మవారి భక్తులు భారీగా పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న శనివారం 21 అక్టోబర్ 2023

# రాష్ట్రాన్ని ముంచే పనిలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి

- వైసిపి పాలనలో మంచినీళ్ళు దొరకని గ్రామాలు ఉన్నాయేమో గానీ
- మద్యం దొరకని గ్రామాలు లేవు.
- దశల వారీగా మద్యాన్ని గ్రామ,గ్రామానికి విస్తరించిన జగన్
- మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహిస్తున్న పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు
- వైసిపి పాలనలో కొత్తగా పుట్టుకొచ్చిన
- మొబైల్ బెల్ట్ షాపులు.ఫోన్ లో ఆర్డరు పెడితే ఫుడ్ వచ్చినట్లే, మద్యం కూడా వస్తుంది
- నాసిరకం మద్యం వలన చిన్న వయసులోనే కుటుంబ సభ్యులను కోల్పోయి, అనాధలుగా మిగిలి పోతున్న పేద కుటుంబాలు



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)**

నెల్లూరు లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూతెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మద్యం ఏరులై పారుతోంది అని,దీని వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,తనుకు ప్రభుత్వ ఆదాయం కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమని,కావున నేను అధికారంలోకి వచ్చిన వెంటనే దశల వారీగా మద్య నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి గారు, దశల వారీగా మద్య నిషేధం చేయడం మాని, దశల వారీగా మద్యాన్ని గ్రామాలకు కూడా విస్తరించారు.వైసిపి పాలనలో మంచినీళ్ళు దొరకని గ్రామాలు ఉన్నాయేమో గానీ,మద్యం దొరకని గ్రామాలు లేవు.ప్రైవేట్ వ్యక్తుల చేతిలో మద్యం దుకాణాలు ఉంటే,వారు లాభాపేక్ష కోసం,విక్రయాలను పెంచుకోవడం కోసం బెల్టు షాపులు ఏర్పాటు చేస్తారని,అదే ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపితే బెల్టు షాపులు ఉండవని,అందుకే ప్రభుత్వమే మద్యం షాపులను నడపాలని ప్రభుత్వం నిర్ణయించిందని జగన్ మోహన్ రెడ్డి గారు గొప్పగా చెప్పారు.అయితే నేడు ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడుపు తుండగా, ఊరు,వాడా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుక్కొచ్చాయి.అంతే కాకుండా గతంలో గ్రామాల్లో ఎక్కడో ఒక చోట బెల్ట్ షాపులు ఉంటే,నేడు ప్రతి విధి లోనూ ఉన్నాయి.కొత్తగా వైసిపి పాలనలో మొబైల్ బెల్ట్ షాపులు కూడా వచ్చాయి.ఫోన్ కొడితే ఇంటికే మద్యం సీసాలు వస్తున్నాయి.గతంలో ఫోన్ కొడితే ఇంటికి ఆహారం వచ్చేది.నేడు వైసిపి పాలనలో మద్యం సీసాలు కూడా వస్తున్నాయి.బెల్ట్ షాపులు నిర్మూలన కొరకే, మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నదని చెప్పిన ప్రభుత్వం,నేడు విచ్చల విడిగా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులుకు ఏమీ సమాధానం చెపుతుంది.వైసిపి నాయకుల ప్రోద్బలం తోనే నేడు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి.ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాసిరకం మద్యం వలన రోజు కొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ మద్యం త్రాగి చిన్న వయసులోనే చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు.దాని వలన కుటుంబ సభ్యులను కోల్పోయి చాలా పేద కుటుంబాలు అనాధలుగా మిగిలి పోతున్నారు.మా జగన్ మోహన్ రెడ్డి మాట,తప్పరు,మడమ తిప్పరు అని వైసిపి నాయకులు గొప్పగా చెప్తారు. మద్యం నిషేధం చేస్తానని చెప్పి చెయ్యకుండా జగన్ మోహన్ రెడ్డి గారు మాట తప్పలేదా!ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం మద్య నిషేదం సంగతి దేవుడెరుగు,కనీసం బెల్ట్ షాపులు అయినా నిర్మూలించాలని డిమాండ్ చేస్తున్నాం.

# టీడీపీని గెలిపించి రాష్ట్ర అభ్యున్నతికి తోడ్పడండి



- దళిత ఓట్లుతో అధికారం లోకి వచ్చి దళితుల అభివృద్ధి మరిచారు
- దళితవాడల్లో అన్ని సమస్యలే
- మీ ఆడపడుచును ఆదరించి అభిమానించండిలి
- మీ ఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమం లో పులివర్తిసుధారెడ్డి

**పులివర్తి సుధారెడ్డి కి తెలుగుదేశం ఘన స్వాగతం పలికిన టిడిపి జనసేన శ్రేణులు టిడిపి జనసేన నాయకులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రజలు పుష్ప గుచ్చాలతోను మహిళలు మంగళ హారతులతో పులివర్తి సుధారెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ బ్రాహ్మరధం పట్టారు.**

**రాము ప్రత్యేకప్రతినిధి-చంద్రగిరి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ ని గెలిపించి రాష్ట్ర అభ్యున్నతికి తొడ్పాటునందించాలని ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. శుక్రవారం యర్రావారిపాలెం మండలంలోని నెరబైలు పంచాయతిలో పులివర్తి సుధారెడ్డి, మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించిన నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును దేశ దేశాల నాయకులే ఖండిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రజల అభ్యుదయం కోసం పాటుపడే నారా చంద్రబాబు నాయుడు ఏనాటికైనా కడిగిన ముత్యంలా చరిత్ర పుటల్లో నిలిచిపోతారని అన్నారు. మండలంలోని బిసి కాలనీ, దళిత వాడల్లో తాగునీటి సమస్యలు తలేత్తడం తో ప్రజలు ఈ సమస్యను అధికారులు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆమెకు విన్నవించడంతో అధికారులు పై సుధారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. దళితుల ఓట్లు వేయించుకుని అధికారం లోకి వచ్చారు. దళితుల అభివృద్ధి మరిచారు అన్నారు.ఈ సారి జరిగే ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గా పులివర్తి నాని కి అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రచార కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేసారు. మీ ఆడపడుచును ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించడి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని, అందుకొరకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు రోజువారీ ప్రణాళికతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు.గురువారం మధ్యాహ్నం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పురోగతి, జల్ జీవన్ మిషన్ అంశాలపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖ స్పెషల్ సిఎస్ రాజశేఖర్ సంబంధిత అధికారులతో కలిసి విజయవాడ నుండి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణ శాఖకు సంబంధించి గ్రామ సచివాలయాలు, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ లు, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు, జల్ జీవన్ మిషన్ అంశాలపై ప్రభుత్వం నిర్దేశించిన గడువు మేరకు భవన నిర్మాణ పురోగతి ఉండాలని అన్నారు. జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి వివరిస్తూ జిల్లాలో మంజూరైన 414 గ్రామ సచివాలయం భవనాలలో 197 పూర్తి అయిన వాటి మినహా మిగిలిన భవనాలు వివిధ స్థాయిల్లో ఉన్నాయని, విలేజ్ హెల్త్ క్లినిక్ లు 185 కు గాను 61 పూర్తి అయ్యాయని, రైతు భరోసా కేంద్రాలు 273 కు గానూ 132 పూర్తి అయ్యాయని కలెక్టర్ కు తెలుపగా ఈ నెల అక్టోబర్ 21 నాటికి పూర్తి స్థాయిలో ఉన్న భవనాలను సంబంధిత శాఖల అధికారులకు అప్పగించాలని సూచించారు. అదే విధంగా వివిధ స్టేజిలు పూర్తి అయిన వాటిని వచ్చే నెల 5 నవంబర్ లోపు పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి సంబంధిత శాఖల అధికారులకు అప్పగించాలని అన్నారు. పై కప్పు పూర్తి అయిన భవనాలను 10 డిసెంబర్2023 లోపు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని, రూఫ్ స్థాయి గ్రామ సచివాలయాలను 10జనవరి’ 2024 లోపు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే వివిధ స్థాయిలలో ఉన్న భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద పెండింగ్ పనులను 31 డిసెంబర్2023 లోపు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి సంబంధిత హర్ ఘర్ జల్ సర్టిఫికేట్ ను 26 జనవరి 2024 లోపు అందచేయాలని ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ కు సూచించారు. జిల్లా పంచాయితీ అధికారి దిశా సమావేశం త్వరితగతిన ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 21 అక్టోబర్ 2023

# బాల్య వివాహాల నివారణకు చర్యలు పకడ్బంధీగా చేపట్టాలి

- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించాలి
- సచివాలయ పరిధిలో డిబిటి, డిబిటి ఏతర పద్ధతి ద్వారా
- లబ్ది పొందిన వారి వివరాలతో, సంక్షేమ పథకాల వారీగా కూడిన
- సమాచార ప్రచార బోర్డుల ప్రదర్శన నవంబర్ 1 నుండి నిర్వహించాలి
- తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు విస్తృతంగా
- వినియోగించి ఆస్పత్రుల్లో గర్భిణీల ప్రసవం జరిగేలా అవగాహన కల్పించి మాతా శిశు మరణాలు నివారించాలి
- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి





**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సుస్థిర అభివృద్ధి సూచికల లక్ష్యాలను సంబంధిత శాఖలు అందిపుచ్చుకోవాలి అని, అనీమియా, ఎత్తు తక్కువ బరువు తక్కువ గల పిల్లలను, ఎదుగుదల లేని పిల్లలను అలాంటి లోపాల నుండి బయటపడేలా, బడి బయట పిల్లలు అందరూ బడిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ పై అవగాహన కల్పించి గర్భిణీలను వారి ప్రసవ తేదీలను ముందుగానే అంచనా వేసి వారికి ఆస్పత్రుల్లో డెలివరీ జరిగేలా హై రిస్క్ గర్భిణీలను తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా ఆస్పత్రులకు చేర్చి ఆస్పత్రుల్లో ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని తద్వారా మాతా శిశు మరణాలు తగ్గించగలుగ వచ్చని, ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల పై, సేవలపై అవగాహన కల్పించి, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేయించడం మెరుగుపడాలి అని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం ఏపీ సెక్రటేరియట్ సిఎస్ కాన్ఫరెన్స్ హాల్, విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె .ఎస్. జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్ల తో వర్చువల్ విధానంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, పాఠశాల విద్య, గ్రామ వార్డు సచివాలయ స్పందన గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో హాజరయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్య శాఖ జగనన్న ఆరోగ్య సురక్ష, గర్భిణులు ఆసుపత్రుల్లోనే ప్రసవం పొందేలా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించి వారి ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి ప్రసూతి మరణాలు నివారించేందుకు చర్యలు, తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ సేవలు వినియోగంచుకోవాలని, ప్రభుత్వ వైద్య శాలల్లో ఆరోగ్యశ్రీ సేవలపై మరింతగా విస్తృత అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా యుక్తవయసు ఆడ పిల్లల్లో, గర్భిణీ స్త్రీల విషయంలో రక్త హీనతకు ఆస్కారం లేకుండా సరైన సమయానికి వైద్యసేవలు, పౌష్టి కాహారం, ఐఎఫ్ఏ టాబ్లెట్స్ పంపిణీ చేస్తూ పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఎన్సిడి, సిడి వ్యాధులపై సమీక్షలో మలేరియా డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, మందులు అందుబాటు లో ఉంచుకోవాలని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడం, వైద్య శిబిరాలను పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విద్యాశాఖ కు సంబంధించి పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు తప్పిన విద్యార్థులకు అవగాహన కల్పించి సప్లిమెంటరీ పరీక్షలు హాజరయ్యేలా చూడాలని, ఓపెన్ స్కూల్ లో నమోదు కావాలనుకునే వారిని అందులో చేర్చి మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలి అని డిఈఓ, ఆర్ఐఓ, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి కి సూచించారు. నాడు - నేడు పనులు వేగవంతం చేసి రోజువారీ సమీక్షతో సకాలంలో పూర్తి కావాలని ఆదేశించారు. విద్యార్థులకు సంబంధించిన ఆధార్ నంబర్లు ఎంట్రీ కాని, లోపాలు కలిగిన ఆధార్ నంబర్లను పెండింగ్ లేకుండా చైల్డ్ ఇన్ఫో ఆన్లైన్లో సత్వరమే అప్లోడ్ చేయాలని సూచించారు. బాల్య వివాహాల నివారణ చర్యలు చేపట్టాలని, బేటీ పడావ్ - బేటీ బచావ్ కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని అన్నారు. తల్లి తండ్రులు లేని అనాథ పిల్లలు, తల్లి లేదా తండ్రి లేని అనాథ పిల్లలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల రూ. 4000 చొప్పున మిషన్ వాత్సల్య పథకం కింద అందిస్తున్న ఆర్థిక సాయాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించి వారికి అర్హులైన వారికి లబ్ది చేకూర్చాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని పోషన్ అభియాన్ తడితర వాటిలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు.పిఎం విశ్వకర్మ యోజన పథకం కు సంబంధించి లబ్దిదారుల నమోదు వేగవంతం చేయాలని, టెక్నికల్ సమస్యలు రెండు రోజుల్లో తొలగిపోతాయని తెలిపారు. పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద సంబంధిత సచివాలయం పరిధిలో డిబిటి, డిబిటి ఏతర పద్దతి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలతో, సంక్షేమ పథకాల వారీగా కూడిన సమాచార ప్రచార బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, వారికి ప్రభుత్వం చేపట్టిన పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్దిని తెలియ చేసే విధంగా సచివాలయం సిబ్బంది, వాలంటీర్ ల ద్వారా కార్యక్రమ తేదీలను ముందుగానే తెలియచేసి గ్రామీణ ప్రాంతాల్లో ఈఓపిఆర్డి లు, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ అధికారులు కార్యక్రమాల నిర్వహించెలా ఉండాలని సూచించారు. మార్గదర్శకాల మేరకు ఐదు వారాల్లో అన్ని సచివాలయాలు కవర్ అయ్యేలా షెడ్యూల్ తయారు చేసి నవంబర్ 1 నుండి సంబంధిత సచివాలయం వద్ద పకడ్బందీగా నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. జగనన్న తోడు ఫేజ్ -8 కి సంబంధించి బ్యాంక్ వారీగా, బ్రాంచ్ వారీగా లక్ష్యాల మేరకు లబ్ధిదారులకు రుణాలు అందేలా పిడి డిఆర్డిఎ, మెప్మా వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం కార్యక్రమం పై మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్షలో సిపిఓ ప్రేమచంద్రా రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఇంఛార్జి అధికారిణి సుశీలా దేవి, పిడి లు ఐసిడిఎస్ జయలక్ష్మి , డిఈఓ శేఖర్,డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, డిఎల్డీఓ లు ఆదిశేషారెడ్డి, వాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# వచ్చేది టీడీపీ ప్రభుత్వమే

ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక ఏ ముఖ్యమంత్రి చేయ అన్యాయం, అరాచకం, దోపిడీని ఈ నాలుగేళ్లలో సీఎం జగన్మోహన్ రెడ్డి చేశారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆరోపించారు. రాష్ట్రంలోని 5 కోట్ల ప్రజలు తన ప్రభుత్వాన్ని ఛీకొట్టేలా చేసిన ఘనత కూడా ఆయనకే దక్కిందని, ఎన్నికలు ఎప్పుడు. వచ్చినా జగన్ మోహన్ రెడ్డికి, అతని దిక్కుమాలిన ప్రభుత్వానికి కర్రకాల్చి వాతపెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విమర్శించారు. నాలుగు న్నరేళ్ల జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు... ప్రజల అంతరంగానికి అక్షర రూపం 'ఏపీ 'హేట్స్ జగన్' పుస్తకమని చెప్పుకొచ్చారు.తెదేపా అధినేత చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి కారాగారంలో పెట్టినప్పట్నుంచి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోం దని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు .ఆయనను ఇబ్బందులకు గురి చేయడం అమానవీయమని వైకాపా దుర్మార్గపు ఆలోచనని ప్రభుత్వంపై మండిపడ్డారు.వైకాపా ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తక్షణం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా రిమాండ్ కి పంపి కక్ష సాధింపులు చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.బాబుతో నేను డోర్ టూ డోర్ ప్రచారం కార్యక్రమంలో భాగంగా.గూడూరు రూరల్ మండలం కుందకూరు గ్రామం లో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు రాజు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరుగుతూ బాబు అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు వివరించి, ప్రజా వేదిక లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశం సునిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమించారని, కుట్ర పూరిత కేసులతో చేసిన అరెస్టులను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని హరించేలా రాష్ట్రంలో వైకాపా పాలన ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా, జనసేన విజయం సాధించడం ఖాయమన్నారు. చంద్ర బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గ ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడి సైకో పాలనకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అక్రమ కేసులతో నారా చంద్రబాబునాయుడును జైలులో ఉంచి సీఎం జగన్ మోహన్ రెడ్డి,వైకాపా నాయకులు పైశాచికానందం పొందుతున్నారు అని ఆయన విమర్శించారు. వైకాపా అప్రజాస్వామిక పాలనను ప్రజ వివరించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండలం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,నాయకులు మల్లికార్జున్ రెడ్డి,పెంచల రెడ్డి,రామలింగా రెడ్డి,వెంకటేశ్వర్లు నాయుడు, ముమ్మడి అమరేంద్ర,పెంచలయ్య, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు...





